తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక



హైదరాబాద్ శనివారం 04 - 04 - 2026 ఎడిటర్ : యాదగిరి అవిశెట్టి పేజిలు : 3

# కాంగ్రెస్‌లో పదవుల లొల్లి

## మోత్కూరు మండల, పట్టణ అధ్యక్ష పదవులకు పోటీ

- ఎమ్మెల్యే, ఎంపీ వేర్వేరుగా పేర్ల ప్రతిపాదన
- మున్సిపల్ కోఆప్షన్ పదవులకూ తీవ్ర పోటీ

ప్రజావారధి/మోత్కూరు

కాంగ్రెస్‌లో పదవుల లొల్లి కొనసాగుతుంది. పార్టీ పదవుల భర్తీల్లో భాగంగా మండల, పట్టణ అధ్యక్షుల నియామకం చేపట్టనుండగా ఆ పదవుల కోసం పోటీ నెలకొంది. మోత్కూరు మండల, పట్టణ అధ్యక్ష పదవుల కోసం నాయకుల మధ్య పోటీ నెలకొనగా తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి వేర్వేరుగా పేర్లను ప్రతిపాదించినట్టు తెలిసింది. ప్రస్తుత మోత్కూరు మండల అధ్యక్షుడు వంగాల సత్యనారాయణ ఇటీవల కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులుగా నియమితులు కాగా, పట్టణ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు సుమారు పదేళ్లకు పైగా ఆ పదవిలో కొనసాగుతున్నారు. వారి స్థానంలో కొత్త నాయకులను ఎంపిక చేయాల్సి ఉంది. దీంతో తమ వర్గం నాయకులకు పదవులు ఇప్పించుకోవడానికి ఎమ్మెల్యే, ఎంపీ వేర్వేరుగా కాంగ్రెస్ యాదాద్రి జిల్లా అధ్యక్షుడు బీర్ల అయిలయ్యకు లిస్ట్ పంపినట్టు కార్యకర్తలు చర్చించుకుంటున్నారు. ఎమ్మెల్యే మందుల సామేల్ మండల అధ్యక్ష పదవికి రాచకొండ బాలరాజు, పట్టణ అధ్యక్ష పదవి కోసం పన్నాల శ్రీనివాస్ రెడ్డి, బద్దం నాగార్జునరెడ్డి పేర్లను ప్రతిపాదించగా, భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి మండల అధ్యక్ష పదవి



కోసం తండ సత్తయ్య, పట్టణ అధ్యక్ష పదవి కోసం కారుపోతుల వెంకన్న పేర్లను పంపినట్టు తెలిసింది. తండ సత్తయ్య, కారుపోతుల వెంకన్న కూడా ఎమ్మెల్యే సామేల్‌ను కలిసి తమకు సహకరించాలని కోరినట్టు తెలిసింది. మెజారిటీ కాంగ్రెస్ నాయకులు, గ్రామశాఖలు, సర్పంచులు మండల అధ్యక్షునిగా తండ సత్తయ్య వైపు మొగ్గు చూపుతున్నారని కార్యకర్తలు చర్చించుకుంటున్నారు. పట్టణ అధ్యక్ష పదవి కోసం పన్నాల శ్రీనివాస్ రెడ్డి, కారుపోతుల వెంకన్న, బద్దం నాగార్జునరెడ్డి పోటీ పడుతుండగా శ్రీనివాస్‌రెడ్డి, వెంకన్నలకు ఇప్పటికే పదవులు ఉన్నందున నాగార్జునరెడ్డికి ఇచ్చే అవకాశముందంటున్నారు. ఎమ్మెల్యే, ఎంపీ పంపిన లిస్టులపై జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య కూడా ఆరా తీసినట్టు తెలిసింది. ఇప్పటికే వర్గాలు, గ్రూపులుగా విడిపోయిన కాంగ్రెస్ క్యాడర్ ఎమ్మెల్యే సామేల్ సమావేశాలు పెట్టి ఎవరితో చర్చించకుండా ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్నారని, పార్టీ కోసం పనిచేసిన వారిని ఏమాత్రం పట్టించుకోవడం లేదని, కనీసం గుర్తించడం లేదని కార్యకర్తలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. త్వరలోనే మండల, పట్టణ అధ్యక్షులను నియమించనున్న నేపథ్యంలో ఎమ్మెల్యే, ఎంపీ పంపిన లిస్ట్‌లో ఎవరిని ఎంపిక చేస్తారన్న ఉత్కంఠ నెలకొంది. ఇదిలా ఉండగా మోత్కూరు మున్సిపల్ కోఆప్షన్ పదవులకూ తీవ్ర పోటీ నెలకొంది. మున్సిపాలిటీలో నాలుగు కోఆప్షన్ పదవులు ఉండగా సుమారు పది మందికి పైగా ఆశావహులు కోఆప్షన్ పదవుల కోసం పోటీ పడుతున్నారు. వారు కూడా పదవుల కోసం ఎమ్మెల్యే, ఎంపీలను ప్రసన్నం చేసుకునే పనిలో ఉన్నారు. ఆ పదవులను కూడా ఎమ్మెల్యే, ఎంపీ తమ వర్గం నాయకులకు ఇప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటికే మున్సిపాలిటీలో ఎమ్మెల్యే సామేల్ నిర్ణయాలపై కాంగ్రెస్ కౌన్సిలర్లు విభేదించడంతో ముసలం నెలకొన్న విషయం తెలిసిందే.

తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక
శనివారం



# ఘనంగా గుడ్ ఫ్రైడే



**ప్రజావారధి/మోత్కూరు**

గుడ్ ఫ్రైడే సందర్భంగా మోత్కూరు మున్సిపాలిటీలోని చర్చీల్లో శుక్రవారం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మున్సిపల్ కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం సమీపంలో ఉన్న క్రైస్ట్ కల్వరి చర్చిలో పాస్టర్ సైమన్ క్రైస్తవులకు బోధనలు చేసి ప్రత్యేక ప్రార్థనలు చేయించారు. యేసు క్రీస్తు ప్రపంచ మానవుల రక్షణ, పాప క్షమాపణ కోసం సిల్వాలో రక్తం చిందించి, ప్రాణాలర్పించారన్నారు. లోక రక్షకుడు యేసు అని, ఆయన చూపిన మార్గంలో పయనించాలని బైబిల్ సందేశాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కవిత, ఏంజెల్ షీబా, బుచ్చమ్మ, ఉపేంద్ర, వసంత, పద్మ, మణి కుమార్, మత్స్యగిరి తదితరులు పాల్గొన్నారు.



# దొడ్డి కొమరయ్య 98వ జయంతి వేడుకలు

**ప్రజావారధి/శాలిగౌరారం**

తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమరయ్య 98వ జయంతి వేడుకలను కురుమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం శాలిగౌరవం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం జిల్లా అధ్యక్షుడు జమ్ము రమేష్, మాజీ ఎంపీటీసీలు నోముల జనార్దన్, జోగు సైదమ్మ-శ్రీనివాస్, బొల్లికొండ గణేష్, నోముల శ్రీను, జమ్ము అశోక్, నాయకులు చింత ధనుంజయ, బొమ్మగోని రవి, చిల్లంశెట్టి సాయిభార్గవ్ ఇబ్రహీం, గూడపూరి భాస్కర్, నోముల సంపత్, నూక మహేష్, బట్ట లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి



**ప్రజావారధి/ఆలేరు**

ఆలేరు మండలం మందనపల్లి గ్రామంలో పోరాటయోధుడు దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలను శుక్రవారం కురుమ సంఘం అధ్యక్షులు నారీ వీరస్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం ఉపాధ్యక్షుడు కర్రె సత్తయ్య, మాజీ సర్పంచ్ పండరి, ఉప సర్పంచ్ సత్య నారాయణ, రాము, సత్యనారాయణ, కృష్ణ, దశరథ, బాలరాజు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితురాలి కుటుంబానికి చేయూత

ప్రజావారధి/ఆలేరు



ఆలేరు మండలం కొలనుపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2012-13 ఎస్ఎస్‌సీ బ్యాచ్ స్నేహితురాలు జంగ ప్రియ తల్లి లక్ష్మి ఇటీవల అనారోగ్యం తో చనిపోగా శుక్రవారం ఆ బ్యాచ్ కు చెందిన తోటి స్నేహితులు కుటుంబ సభ్యులను పరామర్శించారు. లక్ష్మి చిత్రపటా నికి పూలమాలలు వేసి నివాళులర్పించి రూ.10,700 ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్య క్రమంలో మిట్టపల్లి సతీష్ గౌడ్, నర్రా శివాజీ, శ్యామల శ్రీకాంత్, ఏళ్ల క్రాంతి, శ్రీధర్, మడ్డూరి ఉమేష్, చిట్టబోయిన ప్రవీణ్, జివాజీ ప్రదీప్, గంగంబోయిన ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.